# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 11-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత్ ఉగ్రవాదాన్ని ఎదుర్కొన్న తీరుని ప్రపంచ దేశాలకు వివరించడంలో అఖిలపక్ష బృందాలు కీలక పాత్ర పోషించాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**

2. **ఆంధ్రప్రదేశ్‌లో 3 పంటల విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.**

3. **ప్రజా సంక్షేమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన కొనసాగిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.**

4. **ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు.**

5. **తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు వెల్లడించారు.**

==========================

'ఆపరేషన్ సిందూర్' అనంతర పరిణామాలను వివరించేందుకు వివిధ దేశాల్లో పర్యటించి వచ్చిన 7 అఖిల పక్ష బృందాల ప్రతినిధులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమైయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో నిన్న జరిగిన ఈ సమావేశంపై నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. శాంతి పట్ల భారత్ నిబద్ధత, ఉగ్రవాదాన్ని ఎదుర్కొన్న తీరుని ప్రపంచ దేశాలకు వివరించడంలో అఖిలపక్ష పార్లమెంటరీ బృందాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ప్రపంచానికి సవాలుగా మారిన ఉగ్రవాద ముప్పును నిర్మూలించాల్సిన అవసరముందని' ఈ అంశాన్ని వివిధ దేశాలకు మన బృందాలు వివరించిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

-------------------------

సాగుభూములను మరింత వినియోగంలోకి తెచ్చేలా 3 పంటల విధానం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల

ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

---------------------------

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన కొనసాగిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నరేంద్ర మోదీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా 'వికసిత్ భారతానికి అమృత కాలం–సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లు' పుస్తకాన్ని నిన్న ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ .. 23 సెకన్లు

---------------------------

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ లక్నోలో సమావేశమైయ్యారు. ఘన వ్యర్థాల కేంద్రాల నిర్వహణ, అధ్యయనం కోసం మంత్రి నారాయణ బృందం ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో నిన్న పర్యటించింది. అనంతరం ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రితో మంత్రి నారాయణ, అధికారులు సమావేశమైయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యర్థాల నిర్వహణకు ఉపయోగిస్తున్న పద్ధతులను యోగి ఆదిత్య నాథ్ కు మంత్రి నారాయణ వివరించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఈ నెల 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. విశాఖపట్నంలో యోగా దినోత్సవ నిర్వహణపై ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో 5 లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలుపుతూ,

వాయిస్ .. 24 సెకన్లు

---------------------------

గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయాత్మక సంస్కరణలు, బాధ్యతాయుతమైన పాలనతో సురక్షితమైన భారత్ సాకారమయ్యింది. ఎన్డీయే ప్రభుత్వం గత 11 ఏళ్ల ప్రయాణంలో తీసుకొచ్చిన విధానాలు కార్యక్రమాలపై ఆకాశవాణి వార్తావిభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. అందులో భాగంగా స్వయం సమృద్ధి విధానాలతో బలోపేతమైన భారత రక్షణ రంగం గురించి ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్..33 సెకన్లు

కాగా.. 11 ఏళ్ళ పాలనలో "అందరికీ అందుబాటులో ఆరోగ్య సంరక్షణ"పై విజయవాడ ఆకాశవాణి ప్రాంతీయ వార్తావిభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

---------------------------

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ సంస్థలు 2 వేల 125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో నిన్న హైదరాబాద్ లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ ... 30 సెకన్లు

---------------------------

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈరోజు ప్రకాశం జిల్లా పొదిలిలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా పొదిలిలోని పొగాకు బోర్డులో రైతులతో సమావేశమవుతారు. ఈ సందర్భంగా పొగాకు గిట్టుబాటు ధరపై మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

---------------------------

ఆస్ట్రియా దేశంలోని ఇన్స్‌బ్రక్‌లో జరిగిన ఆస్ట్రియన్ రేస్ వాకింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత వాకర్లు పతకాలు సాధించారు. పది కిలోమీటర్ల మహిళల రేస్ విభాగంలో ప్రియాంక గోస్వామి స్వర్ణం గెలుచుకోగా.. పురుషుల 35 కిలో మీటర్ల విభాగంలో సందీప్ కుమార్ రజతం సాధించారు.

---------------------------

దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండురోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ పేర్కొంటూ...

వాయిస్...28 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================